
# పతివ్రతాధర్మం





ఆ॥ వెం॥ సుబ్బారావు చౌధరి

'అయితే మీరు చెప్పేది పోలా(న్)గ్రేసునీ పతివ్రత కాద నేగా?' అంటూ చటక్ అక స్మాత్తుగా యింట్లోకి వచ్చాడు.

ఒక్కసారి అందరు ఉలిక్కి పడ్డారు. సర్వేశ్వరసింహుని కళ్ల జోడు ముక్కుకొనవరకు జారి వచ్చింది. ఒక్కక్షణం క్రిందట గోలచేసేవారంతా నోరు మూసుకు కూర్చున్నారు.

చటక్ తనప్రశ్నను రెట్టిస్తూ మేజుదగ్గర నిలబడ్డాడు.

అసలు సంగతి యిది చాలా రోజులనుండి గోడల మీద పెద్దపెద్ద పోస్టర్లు, పత్రికలలో ప్రకటనలు చూస్తూ చూస్తూ – యీ పేటలోవున్న ముసలివాళ్లు నెత్తిన ముసుగు వేసుకొని, పడుచువాళ్లు సిగరెట్లు తగలేసుకుంటూ, క్రిందటి రాత్రి మాడల్ సినిమాలో దిగంబర, అర్ధదిగంబర యువతుల నాట్యం చూచివచ్చేరు. యీవాళ్ల ఉదయం దానినే సర్వేశ్వర బాబుయింట్లో, విమర్శిస్తూ వున్నారు. విమర్శన క్రమంగా చిత్రపటంనుంచి బయల్దేరి, అభినేత్రినుల వయసు, రూపం, వృత్తి, తర్వాత చరిత్రవరకు వచ్చింది. ఆఖరకు చరిత్రనే కేంద్రంచేసుకొని, పరిక్రమంచేయ నారంభించింది. నిన్నటిరాత్రి అనవసరంగా చప్పట్లు కొట్టిన వారే యివ్వాళ్ల అభినేత్రినుల నిర్లజ్జతకు మండిపోతూ, వాళ్ళ సతీత్వాన్ని సందేహిస్తున్నారు. దుర్భాగ్యంచేత, చటక్ ఆదోవనుపోతూ, సర్వేశ్వరబాబు యింట్లో గోల విని, నిలబడ్డాడు. ఒక్కనిమిషం వరకు విని, యిక సహించలేక, లోపలకు జొరబడ్డాడు. తర్వాత సంగతి పాఠకులకు తెల్సును.

మీటింగ్ నడపటానికి [illegible]కార ణంవుంది. స్వర్గీయ చక్రపాణి చతుర్వేది [illegible] సుపుత్రుడు, మిష్టర్ చటక్ ఛాట్ (యింగ్లీషులో Chattak Chatt) తనపేటలో అందరి కంటే గొప్ప విద్వాంసుడు అంటే బి. ఏ. ప్యాసయ్యాడు. అందరికంటె ధనవంతుడు యీ పేటలో నూటికి డెబ్బైయైదు యిళ్లకు యితనే యజమాని, ప్రస్తుతం అవివాహితుడు మంచనాట్యం అంటే, థియేటర్ ఛాయానాట్యం అంటే సినిమావిషయమై యీయనకున్న జ్ఞానం అపారం. తండ్రి ఆస్తిఅంతా ట్రస్టీలకు వప్పజెప్పి పోయాడు. అందువల్లే యింతవరకు ఫిల్ముకంపెనీ పెట్టలేదు. లేకపోతే, యిప్పటికి ప్రతి పట్టణంలో యితని ఫిల్ములంటే గోలపుట్టి పోయేవి. కంపెనీ పెట్టకపోతేయేం, ప్రతిరోజు సినిమాచూస్తూ హాలీవుడ్ లో వున్న ప్రతినటికి ఉత్తరం వ్రాస్తూ వుంటాడు. మూడో అంతస్తులో, అంటే చదివేగదిలో పెద్దద్దాలు పెట్టేశాడు వాటిలోచూస్తూ, 'వేలంటెనో' 'నోవరో'ల యాక్టింగు నేర్చుకొని, యింటి యజమానురాలు అంటే అతని పినతల్లి కోడలుయెదట పరీక్ష యిస్తూవుంటాడు. ఒకరోజున, ఒకఆటను మూడు సార్లు చూచి యింటికివచ్చి తలుపువేసుకొని 'రూడోల్ఫ్' మాదిరిగా కళ్లుత్రిప్పడం, నేర్చుకోసాగేడు. ఒకఘంట తంటాలు పడేవరకు కొంతఫలితం గలిగింది. వెంటనే వంటయింటి వాకిటి దగ్గరకు వెళ్లి కేకేశాడు.

"వదినే" వదినె చేతిలో తెడ్డుతోనే స్టహాక్సాత్[illegible]లోకి వచ్చి నిలబడింది.

"నేడు మహా పరీక్షదినం. వదినే! ముఖ్యంగా నీవు నేను నీవైపు చూస్తాను - నీ మనస్సులో కలిగిన భావాలు దాచకుండా చెప్పాలి నాతో - చెప్పుతావా?" చటక్ అడిగేడు.

"ఆఁ. చెపుతాను" వదినె అంది.

"అయితే సరిగ్గా నిలబడు" అని పెదవులు ముడుచుకొని రసవంతమైన చూపుజూచి, అడిగాడు - "చెప్పు? హృదయంలో ఏమన్న గిలిగింతలు కలిగేయా, లేదా?"

వదిన పమిటచెంగునోటికి అడ్డం పెట్టుకొంటూ అంది. "లేదే, నవ్వొస్తుంది"

చటక్ మొహంమీద నిరాశ తాండవమాడింది. ఆ రోజునుంచే అతనికి భారతీయ స్త్రీలమీద ఉండే శ్రద్ధ ఎగిరి పోయింది - పెళ్లి చేసుకోగూడదని ప్రతిజ్ఞ చేసుకొన్నాడు - ఒకవేళ చేసుకొన్నా భారతీయ స్త్రీని మాత్రం చేసుకోకూడదని గట్టిగా ఒట్టేసికొన్నాడు. కాని దీంట్లోకూడ చిన్న పేచీ వుంది - స్వర్గీయ 'చక్రపాణి చక్రవర్తి తనవిల్లులో, కొడుకు మ్లేచ్ఛస్త్రీని పెండ్లి చేసుకొన్నా, వాళ్లఅన్నం తిన్నా, తనఆస్తి కుమారుడికి చెందకూడదని ఒకషర్తు పెట్టిపోయాడు. అందువల్లే చటక్ హాలీవుడ్‌లో వున్న అభినేత్రిణుల నందరిని మనసులో పెళ్లిచేసుకొన్నాడు. తన మానస భార్యల ఫోటోలు, చక్రపాణి నివాసం'లో క్రిందవరండానుండి, మూడో అంతస్తుకు పోయే మెట్లవరకు తగిలించాడు.

యితనికొక శిష్యుడున్నాడు. పేరు సోమేంద్రుడు. చటక్‌తో చాలరోజులు స్నేహముచేసి, చటక్ మాదిరిగా తన యిల్లుకూడా, హాలీవుడ్ చేశాడు. కాని ఒకరోజున యితన్ని నట్టేట్లో ముంచేశాడు! ముఖాన బాసికం గట్టుకొని హిందూస్త్రీని పెండ్లి చేసుకోడానికి కారులో పోతూవుంటం చటక్ చూశాడు. మండిపోయాడు. కాని ఏంచేస్తాడు. సోమేంద్రుడు పైత్రుక భవనములోనే వుంటున్నాడు. అద్దెకూడ పెంచడానికి వీలులేదు తన కోపాన్ని స్నేహితుల దగ్గిర వెళ్లబోసుకొని తృప్తిపడ్డాడు. అసలుసంగతే యిది. అద్దెపెంచుతాడనే భయంతోనే సమాధానాలన్ని దిగమింగి, ప్రశ్నకు ఎవ్వరు జవాబు చెప్పలా. కేవలం ఒకాయనమాత్రం కొంచెం వూగులాడేడు, జవాబు చెప్పడానికి. ఆయన వైధ్యనాధబాబు. గత రెండు సంవత్సరాల్నుంచి, ఏదో మంచిపిల్లకోసం వెదుకుతున్నాడు. సంవత్సరానికి మూడువందల అరవై రోజులు పిల్లల యిళ్లలోనే పూరి, మిఠాయీలు సద్వినియోగం చేస్తున్నాడు. నేటికి మూడుదినాలనుండి, సర్వేశ్వర బాబుకు అతిథి. యితరులను చూడడంవల్ల యితని హృదయంలో కూడ చటక్ అంటే కొంచెం ఆదరం కలిగింది. కాని అదెక్కువసేపు నిలవలా. చటక్ ప్రశ్నకు జవాబు ఎవ్వరు యివ్వలేక పోయేవరకు తానే యిచ్చాడు. చటక్ దర్పంచూచి, ఆతనికి కోపం వచ్చింది. వైధ్యనాధుని మాటకూడ పూర్తి కాకముందే చటక్ టక్కున జవాబిచ్చాడు. నిమిషాలలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు ఆకరి కందాయంలో ప్రవేశించినయి. సతిని గురించి, సతీత్వాన్ని గురించి గొప్ప తర్కయుద్ధం ప్రారంభమయింది. నూర్జహాన్ పతివ్రతాలేక కేథరిన్ - యీ సంగతి తేలకముందే - ముందుగాజులతో అలంకరించబడ్డ గుండ్రనిచేయి, తరువాత గొగ్గుల గొగ్గుల వెంట్రుకలు, అటుపిమ్మట చక్కని మొఖం, తలుపు సందులోనుంచి కనుపించినయి. దానితోకూడా వినపడింది - 'బాబూ, నాబెస్టు'

చటక్, తర్కమాపేసి, యువతివైపు చూచి, తలవంచుకొన్నాడు - చూపు యెవరిమాదిరిగా చూడాలో నిశ్చయం చేసుకోలేక పోయాడు. వైద్యనాధబాబు తర్కసూత్రాన్నే మర్చిపోయి, ముక్కు తుడుచుకో సాగేడు. సర్వేశ్వరబాబు కొంచెం విచలితుడై అన్నాడు - 'ఆఁ ఆఁ. యిక లేచిపోతున్నాం' తర్వాత చటక్‌వైపు చూచి అన్నాడు. "అమ్మాయి, బి. ఏ పరీక్షలో కూర్చుంటుంది గాదూ?"

చటక్ గద్గదకంఠంతో అన్నాడు. "నాతప్పును క్షమిస్తారని నమ్ముతున్నాను" అని బెస్టరుకేటన్‌వలె కరుణదృష్టితో యువతివైపు చూశాడు.' కాని, అక్కడెవరు లేరు - తలుపుమూయబడి వుంది.

౨

సాయంత్రం సినిమాకు వెళ్లుతూ చటక్ అనవసరంగా సర్వేశ్వరబాబు మేడముందు నిలబడ్డాడు. తలుపుమూసి

వుంది. మేడపైకి చూపులు పరుగెత్తించాడు. వరండాలో ఒకమూలను వైద్యనాథబాబు నిలబడి వున్నాడు. ఒక్కసారి మేడలోవున్న కిటికీలు, దర్వాజాలు అన్నీ చూశాడు-మూసినవి, తెరచినవి కూడా. వైద్యనాథుని విస్మయమై యిదివరకే కనుగొన్నాడు. వెళ్లేటప్పుడు పెదవి కొరుక్కుంటూ అని పోయాడు - "లోఫర్"

రాత్రి భోంచేసేటప్పుడు యితర సంగతుల తో పాటు జారి వచ్చింది - "యివ్వాళ్ల ఒక అమ్మాయిని చూశాను" అని,

వదిన ఎప్పటి మాదిరిగానే అంది. "ఎవరు ?- మేషం ప్రేరర్ ?" రోజూ వింటూ వింటూ వదినకు చాలా వేళ్లు కంఠస్థమైనయి.

చటక్ అన్నాడు - "కాదు బంగాలీ"

మరిదిలో మార్పుచూచి వదిన సంతోషించింది - 'చూట్టానికి బాగా అందంగా వుంటుంది కాదూ?' అంది.

"కళ్లల్లో నలుపల్లె మెరమెరలాడే టంత చక్కంది కాదు, కాని చూట్టానికి బాగానే వుంటుంది, సరే" అంటూ చేయి కడుక్కొని లేచాడు.

"ఎవరిన్నాన్న పంపేదా ?" వదిన వెంటనే అడిగింది.

చటక్ మెడ రెండున్నర, మూడంగుళముల వారగా పెట్టి అన్నాడు. "ఉఁహూఁ! యింకంత దూరం రాలా"

వదినె యిక ముందుకుపోలే; మరిది హిందూస్త్రీల వంకకు దృష్టి మళ్లించాడని తెలిసికుంది.

రెండవరోజు కూడ చటక్ అనవసరంగానే సర్వేశ్వర బాబు యింటికి వెళ్లి నిలబడ్డాడు. లోపల యెవరో పాడుతున్నారు. హార్మోనియం శబ్దం పాడేవాళ్ల గొంతును కూడా అణచివేసింది. అందువల్ల లోపల యెవరుపాడేది కూడ తెలియల్లా. పాట బాగావుంది. నోరు తెరుచుకొని వినసాగేడు.

"మలయపవను కౌగిలినె పులకరించి
హాయిగా గంపమెత్తు ప్రాయంపు వంశి
విశ్వమోహను జిలిబిలి పెదవులంటి
యవశరైపోయి ఏమి చేయంగలేదు"

పాట పూర్తికాగానే - "సర్వేశ్వరబాబున్నాడా" అంటూ చటక్ యింటో ప్రవేశించాడు. కార్పెట్ మీద హార్మోనియం కెదురుగా వైద్యనాథుడు కూర్చొని వున్నాడు. ప్రక్కనే వేడి వేడి వంకాయబజ్జీ, ఒక టీకప్పు పెట్టబడి వున్నాయి. చటక్ శత్రువురిలో ప్రవేశించినట్లుగా భావించాడు. అల్వాటు ప్రకారం జేబులో చెయ్యి పెట్టాడు. పిస్తోలుకు బదులు బ్లూపెన్సిలు చిక్కింది. దాని గుప్పెట్లో పట్టుకొని, వైద్యనాథబాబు వంక కొర కొర చూస్తూ అన్నాడు. 'యింకా యిక్కడే వున్నారు'

వైద్యనాథుడు స్ప్రింగ్ మాదిరిగా లేచి మూడడుగులు వెనక్కు వేశాడు. టీకప్పు తిరగబడింది. చటక్ దొర్లాడే టీకప్పు వంక వ్రేలు చూపిస్తూ అన్నాడు. "అది సరిగ్గా నిలబెట్టండి"

వైద్యనాథుడు తత్తర బిత్తర లాడుతూ వెనక్కుపోవడం టీకప్పు దొర్లటం, బహుశాయింట్లో వినబడొచ్చు.

నిన్నటి మాదిరిగానే తలుపు తెరచుకొని, నిన్నటూ విడే ప్రవేశించింది. చటక్ ఒకకన్ను కొద్దిగామూసుకొని రెండోకన్ను తెరచుకొని చూశాడు.

యువతి అంది - "నాయనగారు లేరు"

చటక్ చేతిలో పెన్సిలు వణికింది. చాలా మృదువైన స్వరముతో అన్నాడు. "అయితే కూర్చోమంటారా?

యువతి అంది. "నాకు యగ్జామినేషన్ వుంది"

చటక్ కళ్లు నిప్పులుకక్కినయి. మనసులో గొణుక్కొన్నాడు. వైద్యనాథబాబుకు వంకాయ బజ్జీలు, టీ, నాకేమో యగ్జామినేషన్!" పైకన్నాడు "సరే!"

యువతి వెళ్లిపోయింది.

చటక్ వైద్యనాథునివైపు చూచి అన్నాడు యింకెన్నాళ్లుంటారు?"

"సర్వేశ్వర బాబుగారు ఏదో తేల్చేవరకు" వైద్యనాథుడు యింకొక అడుగు వెనక్కు వేస్తూ అన్నాడు.

చటక్ యిక ఆగలా, త్వరగా వెళ్లిపోయాడు.

ఆరాత్రి జోక్ ్రకాపర్తువంక జూచి సర్వేశ్వరబాబు కూతురుకూడా, చాలభాగము యిట్లాగే వుంటుందని తెలిసి కొని లైటువెంటనే ఆర్పేశాడు.

## 3

రెండో రోజుదయమే వైద్యనాథుడు అమలతో అన్నాడు "నేను వెళ్లాల్సి వచ్చేటట్టుంది" అమల అంది. "మంచిది, వెళ్లండి, తండ్రిగారితో చెప్పి"

సర్వేశ్వరబాబుతో యిదివరకే చెప్పేడు. పిల్లకూడ తనకు నచ్చిందన్నాడు. సర్వేశ్వరుడుకూడా సంతోషించి పిల్ల అనుమతి కోరడానికి కూడా అనుమతించాడు.

వైద్యనాథుడన్నాడు-"నేను వెళ్లేవాడ్ని కాదు కాని-"

అమల యింగ్లీషు హేమలట్ తిప్పిపెట్టుతూ అంది - "కాని ఏంటి?"

"చటక్ బాబుకు నేనుంటం యిష్టంలేదు." అని దీర్ఘమైన నిట్టూర్పు విడిచాడు.

"చటక్‌తో మీకేమి సంబంధం? యజమాని అతనేనా?" అమల అడిగింది.

"కాకపోయినా మీ మిత్రుడేగా!"

అమలకు కోపము వచ్చింది - "మాకు మిత్రుడు గిత్రుడు ఏమీ కాడు. ఉండండి మీరు, నేను చూస్తాను" అంది.

వైద్యనాథుడు సంతోషం పట్టలేక వుబ్బిపోయాడు. హాల్లోవున్న తలుపులు, కిటికీలు అన్ని బిగించేశాడు.

అరఘంట అయిన తరువాత తలుపు దగ్గర చటక్ గొంతుమాదిరిగా వినిపించింది-సర్వేశ్వరబాబున్నాడా!"

వైద్యనాథబాబు తలుపు గడ్డియవంక చూస్తూ జవాబిచ్చాడు - "లేదు. అమలయిక్కాపు నేషన్ -"

బయట కోపంతో గర్జించినట్టు అస్పుటంగా వినపడింగి. తర్వాతప్రశ్న "తమరు యివ్వాళ్లకూడా వున్నారూ?"

వైద్యనాథబాబు వెనుక వాకిలివంక చూశాడు. అమల తలుపు కానుకొని చదువుతూ వుంది. కొంచెం దర్పంగా జవాబిచ్చాడు - "ఆః. వున్నా."

"బయటకు వస్తారా?"

"రాను" అని హార్మోనియంతీసి పాట ఎత్తుకున్నాడు. తర్వాత హార్మోనియం ఆపేసి తలుపు దగ్గరగా చెవిపెట్టేడు. కాని బయట ఏ శబ్దము వినిపించలా.

అబ్బాయి యిష్టపడ్డాడు. యిక అంతా అమ్మాయి యిష్టంమీదే ఆధారపడి వుంది. వైద్యనాథుడు అమ్మాయి వంక చూశాడు కాని, ఆముఖంలో ప్రణయభావంగాని, లజ్జాభావంగాని యేమీ కనిపించలా.

*　　*　　*

మొగల్ థియేటర్‌లో యివ్వాళ్ల 'హేమ్ లెట్' సినిమా చూపిస్తారు. సర్వేశ్వర బాబు పోవడానికి వీలులేక పోయింది. అందువల్ల వైద్యనాథుడు అమల షేక్స్పియర్ నోటుబుక్కు చంకపెట్టుకొని, అమలతో ట్రాం ఎక్కాడు.

యింటరువల్లో ఎవరో అకస్మాత్తుగా వైద్యనాథుని భుజంమీద చెయివేశాడు. వైద్యనాథుడు గాబరాపడి చూశాడు - 'చటక్!' చటక్ అన్నాడు - "బయటకు రండి" వైద్యనాథుడు అమల నోటుబుక్కు చంకలో గట్టిగా అదుముకొంటూ, అన్నాడు-"ఇక్కడే చెప్పండి." "యిక్కడ చెప్పేమాట కాదు." అంటూ వైద్యనాథుని చెయ్యిపట్టుకొని లాగేడు.

"బయటికి వెళ్లరాదూ?" అమల అంది

ఏంచేస్తాడు! బయటికివెళ్లి నిలబడ్డాడు చటక్ అన్నాడు - "యింకా కొంచెం ముందుకు ఆ లెదర్ గోడౌన్సు వెనకకు" మంత్రచారితునివలె వైద్యనాథుడు చటక్‌ను అనుసరించాడు. చటక్ ఎడమచేతిలోవున్న ఆక్స్‌ఫర్డు యెడిషన్ షేక్స్పియర్ కుడిచేతిలోకి తీసికొంటు అన్నాడు - "విను, వైద్యనాథ్! యీ ప్రపంచములో అమలను ప్రేమించేవారిద్దరుంటానికి వీలులేదు. నీవన్నా వుండాలి, నేనన్నా వుండాలి. ఇగా చీకటి

రాత్రిలో, యీ నిశ్శబ్దమైన గల్లీలో - పహరావాడు కూడా లేడు. నీతో డుయల్ ఫైట్ చేస్తాను. (ద్వంద్వ యుద్ధం) గెల్చినవారిది అమల!"

వైద్యనాథుడు కంపిస్తూ అన్నాడు-"నేను చేయలేను."

"చేయాలినీవు, కవర్డు! గల్లీ కటువైపు నిలబడు. నీచేతిలో నోటుబుక్కుంది. నాచేతిలో షేక్స్పియర్; యివే పిస్తోళ్లు. వదలేసెయ్ గుండు! ఒన్, టు, త్రి!"

ఒంయ్ మంటు రెండువైపులనుంచి పుస్తకాలు వచ్చేస్తున్నాయి. కాని లక్ష్యమువరకు చేరకుముందే, సైకిలు ముందు చక్రానికి వచ్చి కొట్టుకున్నాయి. సైకిల్ వాలా క్రిందకు దిగేడు. వైద్యనాథుడు ఉత్తరవైపు పరుగెత్తేడు. చటక్ దక్షిణవైపుకు క్లైవ్ బ్రూక్స్మాదిరి పెద్ద పెద్ద అంగీలువేసికొంటూ, జారుకొన్నాడు. సైకిల్ వ్యక్తి అటుయిటు చూశాడు. ఎక్కడ పోలీసులు లేరు.

రెండుపుస్తకాలు భుక్తంచేసికున్నాడు.

౪

వాస్తవంగా యిది కథగాదు, నావెలు. కాబట్టి పాఠక, పాఠికలు, సహజంగానే అడగవచ్చు - అమల గతిఏమైందని?

యేమీ కాలా. అమల యింటికివచ్చి టీ తయారుచేసి త్రాగింది. తర్వాత "వైద్యనాథబాబు ఎక్కడున్నాడు!" అని అడిగింది. కాని ఎవరు జవాబు చెప్పలా.

రెండవరోజున చూచింది - వైద్యనాథ బాబుకై వుంచిన పూరీకూడా అలాగే మూతపెట్టబడి వున్నది. వైద్యనాథుని జాడలేదు. "నా నోటుబుక్కు" అని అమల అడిగింది.


"నేను చూడలా వైద్యనాథుడు యిచ్చిపోతే?" సర్వేశ్వరుడన్నాడు.

"నా యగ్జామినేషన్ - చటక్ బాబు యింటికివెళ్ళు, నాన్నా! వైద్యనాథబాబు అక్కడ వుంటాడేమో!" అమల అంది.

సర్వేశ్వరబాబు వెళ్లేడు. చటక్ మంచముమీద పడి వున్నాడు. గల్లీలోనుంచి పారిపోయేటప్పుడు కిల్లీ కొట్టు వాడు దొంగఅనుకొని వెంటపడితే డగ్లస్ ఫైర్బ్యాంక్సు స్టైల్లో రిక్షాఎగిరి ఎక్కబోయి చార్లీచాప్లిన్ స్టైల్లో వెనక్కి పడ్డాడు. పెద్దదెబ్బ తగిలింది. యీ సంగతి సర్వేశ్వర బాబుకు తెలియలా వైద్యనాథుడుగాని, నోటు బుక్కుగాని లేదనిమాత్రం తెలుసుకొన్నాడు.

♦ ♦ ♦

అమల పాపం ఏడ్పుమొఖం పెట్టింది. వైద్యనాథ బాబుకోసం గాదు, నోటుబుక్కుకోసం రేపు ఆమెటెస్టు.



(...... ........వెనక్కి పడ్డాడు)

ఇంతలో బయట యెవరో తలుపుగొట్టేరు. సర్వేశ్వర బాబు వెళ్లి తలుపు తెరిచాడు. ఒక యువకుడు హాలులో ప్రవేశించి అడిగాడు. "మిస్ అమలాసింహా యిక్కడ"

అమలలేచి నిలబడుతూఅంది - "నేనే"

"యిది మీ నోటుబుక్కే నిన్న రోడ్డుమీద దొరికింది" యువకుడు అన్నాడు.

అమల ముసిముసి నవ్వు నవ్వుతూ అంది. మీరు నన్ను రక్షించారు. పుస్తకంకోసం వెదకి వెదకి ఏడుపువచ్చింది. మీకు ఎక్కడ దొరికింది?

ఆ గంతకుడు వీరేశగుప్త నవ్వుతూ అన్నాడు. "ఆ సంగతి అడుగబోకండి. మీ నోటుబుక్కు తోపాటు యిదికూడ తీసికొండి. నానోట్సు - స్టీఫెన్ దొరగారు చెప్పింది, ఉపయోగించవచ్చు"

అమల అంది. "థేంక్సు, టీ పుచ్చుకోండి" టీ అయింది.

ప్రొఫెసర్ వీరేశగుప్త ఆరోజు క్లాసుకు ఫస్టుఫిరీడు అటెండుకాలేక పోయాడు.

చటక్ తిరిగి ఆరోగ్యం పొందేడు.

మళ్లీ ఒకరోజున అనవసరంగానే సర్వేశ్వరబాబు యింటికిటికీ వద్దకువచ్చి నిలబడ్డాడు. లోపలకు చూచు 'పింటోనియోమార్నో' మాదిరిగా కనుబొమ్మలు చిట్లించుకొన్నాడు. ప్రొఫెసర్ వీరేశగుప్తకు చాలా దగ్గరగా కూర్చొని, అమల షేక్స్పియర్ చదువుతుంది. ఛీ! ఛీ!

చటక్ యింటికి తిరిగివచ్చేటప్పుడు త్రోవలో వైద్యనాథబాబు కారపు శెనగలు తింటూ పోవడం చూశాడు. చటక్ వాడియెదుటకు పోయి డగ్లస్ ఫైర్ బ్యాంక్సు స్టైలులో నిలబడి అన్నాడు - "యిప్పుడు"

గొంతులో శెనగలపొడి అడ్డంపడింది; కొంచం దగ్గి గొంతు సవరించుకొని వైద్యనాథు డన్నాడు. "అమల యింటికి మళ్లీ నేనెప్పుడెళ్లేనూ ?"

చటక్ ఆమాట వినకుండానే పూర్వము మాదిరిగా మళ్లీ అన్నాడు "యిప్పుడు ?"

"గ్రేస్ట్రీటుకు పోతున్నా - అక్కడ ఒక అమ్మాయి వుంది" అంటూ వైద్యనాథుడు పోయే ట్రాంఎగిరి ఎక్కేడు.

చటక్ పోయే ట్రాం వంక చూచిరోనాల్డు కోల్మను మాదిరి వ్యంగంగా నవ్వుతూ అన్నాడు 'కపర్డు!'

---



ముందుగ మనియార్డరు చేయువారికి తపాలా ప్యాకింగు ఉచితము

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కలియుగ వినోద కథలు | ... | 1 | 0 | 0 |
| 2. | హస్త శాస్త్రము ... | ... | 2 | 0 | 0 |
| 3. | స్త్రీ పురుష ప్రేమ రహస్యములు | ... | 1 | 0 | 0 |
| 4. | దాంపత్య రహస్యములు | ... | 1 | 0 | 0 |
| 5. | శరీర మర్మ శాస్త్రము | ... | 1 | 0 | 0 |
| 6. | సతీపతీ కుతూహల రహస్యములు | ... | 2 | 0 | 0 |
| 7 | కాశీ రామేశ్వర మజలీ కథలు | ... | 1 | 0 | 0 |
| 8. | కుప్పా వేదాంత తమోభాస్కరం | ... | 1 | 4 | 0 |
| 9. | పులిప్పాణి వైద్య రహస్యములు | ... | 1 | 8 | 0 |
| 10. | వేమన పద్యములు (3200 పద్యములు) | ... | 2 | 8 | 0 |
| 11. | మన్మథ శాస్త్రము ... | ... | 0 | 8 | 0 |

తపాలా చార్జి ప్రత్యేకం.

ఓరియంటల్ బుక్ డిపో

మద్రాసు